Andhra prabha DT 01/01/18



# 2018లో వినూత్నంగా..

## హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రభ న్యూస్): ప్రపంచం లోనే అతిపెద్ద పీపీపీ(పబ్లిక్ అండ్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్) ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన హైదరాబాద్ మెట్రో రైలు ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్.రెడ్డి తెలిపారు. మెట్రో రైలు అందుబాటులోకి రావడంతో 2017 సంవత్సరం చరిత్రలో నిలిచి పోతుందని రెడ్డి తెలిపారు. మెట్రో రైలు నిర్మాణంలో ఎన్నో సవాళ్లను అధిగమించామని, 2018 చివరి నాటికి తొలిదశలో చేపట్టిన మూడు కారిడార్లు అందుబాటులోకి తీసుకువచ్చి హైదరాబాద్ ప్రతిష్ఠను మరింత ఇనుమడింప చేస్తామని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాదీలకు ఎన్వీఎస్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.